








# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 23 నవంబర్ 2025 | పేజీలు : 04














# సత్యసాయి జన్మదినం భక్తకోటికి పర్వదినం


**నేడే హిల్ వ్యూ స్టేడియంలో శత జయంతి వేడుకలు.**

**పాల్గొనున్న ఉపరాష్ట్రపతి, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు**

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త:**

సత్య,ధర్మ,శాంతి,ప్రేమలతో ప్రపంచానికి ఆధ్యాత్మిక దైవ స్వరూపంగా వెలుగొందిన, కోట్లాది భక్తుల ఆరాధ్య దైవం,భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత వర్ష జన్మదిన మహోత్సవం కన్నుల పండుగగా జరగనుంది. ఈ వేడుకకు హిల్ వ్యూ స్టేడియంలో ఘనంగా ముస్తాబయింది. ఉదయం 09:00 గంటలకు సత్యసాయి చిత్రపటాన్ని స్వర్ణ రథంపై ఉంచి శాంతి వేదికకు తీసుకొని రానున్నారు.09:30 నిమిషములకు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ స్వాగత ఉపన్యాసం. అనంతరం కర్ణాటక, తమిళనాడు బాలవికాస్ విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో దేశ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్ర తెలంగాణ ముఖ్యమంత్రిలు చంద్రబాబు నాయుడు మరియు రేవంత్ రెడ్డి తోపాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు రాష్ట్ర మంత్రులు ,ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. తిరిగి సాయంత్రం 05:00 గంటలకు వేదంతో వేడుకలు ప్రారంభమవుతాయి. 5: 30 నిమిషాలకు శ్రీ సత్యసాయి జోలా మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత ప్రగ్యు ఫిల్లెహార్మోనిక్ ఆర్కెస్ట్రా బృందం చే బృహత్తర సంగీత కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం సౌండ్ అండ్ లైటింగ్ లేజర్ షో ప్రదర్శించనున్నారు. తదుపరి డ్రోన్ షో నిర్వహించనున్నారు. తదుపరి మహా మంగళహారతి తో వేడుకలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా హెల్ వ్యూ స్టేడియాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.





వేడుకలకు ముస్తాబవుతున్న హిల్ వ్యూ స్టేడియం




















## మాలధారణ భక్తులకు అన్నదానం ప్రారంభం



దీక్ష చేస్తున్న మాలధారణ భక్తులు

**హిందూపురం టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని నంది కూడలి వద్ద వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నుండి మాల ధారణ భక్తులకు అన్నదానం ప్రారంభించినట్లు ఆలయ గురుస్వామి బాలాజీ తెలిపారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానదాత సత్యనారాయణ గురు స్వామి బాలాజీ తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 22 నుంచి డిసెంబర్ 31 వరకు నిత్యం మాలాధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ గురుస్వామి తెలిపారు. దీనిని భక్తుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దాతను గురుస్వామి తదితరులు ఘనంగా సన్మానించారు.

## అంగన్వాడి సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ

**బ్రహ్మసముద్రం నవంబర్ 22 ప్రభాతవార్త**



అంగన్వాడి సెంటర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం లో శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు గొంచి రెడ్డి పల్లె, భైరసముద్రం, పోలేపల్లి1,2, గుండి గాని పల్లి కేంద్రాలను విసిట్ చేశారు. ప్రీస్కూల్ పిల్లలు నమోదు, హాజరు పరిశీలించారు. ప్రీ స్కూల్ పిల్లలతో యాక్టివిటీస్ చేయించారు, ఈసీసీఈ బాల్యారంభ సంరక్షణ మరియు విద్యగురించి మాట్లాడుతూ పిల్లలకు కేంద్రంలో పౌష్టిక ఆహారం తో పాటు విద్యా చాలా అవసరంపిల్లల మెదడు ఈ వయసు లో వేగంగా అభివృద్ధి జరుగుతుంది శారీరిక, మానసిక,భాషాభివృద్ధి, గణిత తభివృద్ధి, సాంఘికాభివృద్ధి గురించి తెలియచేశారు వయసు కి తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తు కు తగ్గ బరువు గురించి తెలియ చేశారు. ఎస్ యు డబ్ల్యూ ఉన్న పిల్లల ను గృహ సందర్శన చేసి వారికి సంరక్షణ గురించి అవగాహన కల్పించారు.

## కె టి ఎస్ డిగ్రీ కళాశాలలో కమాండింగ్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**రాయదుర్గం రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త**



రికార్డులు పరిశీలిస్తున్న కమాండింగ్ ఆఫీసర్

స్థానిక కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ మోనీష్ సుభ కళాశాలలో ఎన్సిసికి కల్పించిన సౌకర్యాల గురించి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్సిసి కి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు కమాండింగ్ ఆఫీసర్ కు తెలియజేశారు. కమాండింగ్ ఆఫీసర్ ఓ.టి ట్రాక్ ను పరిశీలించారు. నూతనంగా ఈ విద్యా సంవత్సరానికి ఎంపికైన ఎన్సిసి క్యాడేట్లు ను ఆయన అభినందించారు. ఎంపికైన వారు ఎన్సిసి క్యాడేట్లుగా చేయాల్సిన కార్యక్రమాల గురించి, నియమ నిబంధనల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఇన్చార్జి కే.గోవర్ధన్, అధ్యాపకులు బాబు, వినోద్ కుమార్,ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గుండిగానిపల్లి తెదేపా నాయకులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**బ్రహ్మ సముద్రం నవంబర్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుండిగానిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజన ఉలెప్ప గారి అంజినప్ప భార్య వజ్రమ్మఅనారోగ్య కారణంతో మృతి చెందటంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో హరిజన ఉలెప్ప గారి వజ్రమ్మ మృతి పట్ల నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి దహన సంస్కారాలకు గాను గిడ్డనీలప్పగారి రామచంద్రప్ప 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప,డీలర్ కేశవర్ధన్ గౌడ్,ఐ టిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ, గ్రామ కార్యదర్శి రవీంద్ర, తిప్పేస్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై కఠినంగా వ్యవహరించిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి..

**బాధిత దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి..**

**కళ్యాణదుర్గం నియోజకవర్గ వికలాంగుల సంఘం డిమాండ్..**

**కళ్యాణ్ దుర్గం టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన వడ్డే గోపాల్, బోయ నాగరాజు దివ్యాంగుల బస్ పాస్ కోసం ఆర్టీసీ బస్ స్టాండుకు వెళ్ళడం జరిగింది అక్కడ ఉన్న హెడ్ క్లర్క్ శివప్రసాద్ దగ్గరికి వెళ్ళి తమ సర్టిఫికెట్లు అన్ని జత చేసి వారికి ఇవ్వడం జరిగింది అన్ని చూసిన శివప్రసాద్ మీకు పాసు ఇవ్వను అని అన్నాడు ఎందుకు సార్ అని అడిగితే కోపంతో వారిని కించపరిచే విధంగా మాట్లాడుతూ నానా దుర్భాషలాడడం జరిగింది ఆవేదన గురైన ఈ విషయంపై స్పందించిన వికలాంగుల నాయకులు నేడు ఆర్టీసీ బస్ స్టాండుకు వెళ్ళడం జరిగింది అక్కడ శివ ప్రసాద్ లేకపోవడంతో వారికి ఫోన్ చేసి జరిగిన విషయంపై మాట్లాడే ప్రయత్నం చేస్తే వారితో కూడా నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగింది ఇక ఏమీ చేయలేని పక్షంలో తమ హక్కుల కోసం ఆర్టీసీ బస్ స్టాండు పక్కన ఉన్న హిందూపురం వెళ్ళే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టాడం జరిగింది ఒక అరగంట తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు సిఐ హరినాథ్ ఫోన్ లో మాట్లాడుతూ మీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని వారి ఎఫ్ఐఆర్ చేస్తామని హామీ ఇవ్వడంతో వారి పట్ల గౌరవంతో అక్కడ ధర్నాని విరమించి పోలీసు స్టేషన్ కు చేరుకుని హెడ్ క్లర్క్ శివ ప్రసాద్ పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.

## భజన బృందానికి ఉచితంగా కాశీ అయోధ్య యాత్ర

**బయలుదేరిన 40 మంది భక్తులు**

**హిందూపురం నవంబర్ 22 ప్రభాతవార్త**



యాత్రకు భక్తులు

దాదాపు నాలుగు దశాబ్దాలుగా రామాలయంలో భజన చేస్తున్న భక్తులకు ఆలయ ప్రతినిధులు అపూర్వ అవకాశం కల్పించారు. పట్టణంలోని లక్ష్మీపురం లో ఉన్న రామాలయ భజన మందిరంలో నిత్యం భజనలు చేసే వారికి అయోధ్య బాల రాముని దర్శనం కల్పించాలని నిర్ణయించారు. కమిటీ అధ్యక్షులు అమర్నాథ్, అమెరికాలో ఉన్న జి.పెద్దన్న చెరో లక్ష రూపాయలు, మిగిలిన కమిటీ ప్రతినిధులు ప్రసన్నకుమార్, వెంకటేష్ బాబు, ఎన్.ఎ. శివకుమార్ తదితరులు 4 లక్షల రూపాయలు సమకూర్చి భక్తులకు యాత్ర సదుపాయం కల్పించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం పక్కనున్న శ్రీనివాస మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించి 10 రోజుల యాత్రకు వారు బయలుదేరి వెళ్లారు. విజయవాడ, అన్నవరం, సింహాచలం, పూరీ, అరసవెల్లి క్షేత్రాల మీదుగా కాశి, అయోధ్య చేరుకుంటారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన చక్రవర్తి

**హిందూపురం నవంబర్ 22 ప్రభాతవార్త**



ప్రధాన కార్యదర్శితో చక్రి

జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి శనివారం విజయవాడలోని మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుల్లూరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూపురం జనసేన పార్టీ పలు అభివృద్ధి కార్యక్రమాల పైన ఈ సందర్భంగా ఆయన వివరించారు. పార్టీ బలోపేతానికి ఇదేవిధంగా చక్రవర్తి చేస్తున్న కార్యక్రమాలను అభినందించి ఇకముందు కూడా కొనసాగించాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**లేపాక్షి, నవంబర్ 22 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి లోని మహేష్ రాజు అనే యువకుడు శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మరణించాడు గత కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధి రావడంతో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్సల కోసం చేర్పించారు. చికిత్సలు పొందుతూ మహేష్ రాజు మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ తక్షణ సహాయంగా రూ 50 వేల రూపాయలను ప్రకటించారు. దీంతో శనివారం మండల కన్వీనర్ అబిలాష్ తదితరులు మృతుడి కుటుంబ సభ్యులకు 50 రూపాయల ను నగదును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ నిధులను కూడా మంజూరయ్యే విధంగా చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ , సూర్య ప్రకాష్, డిష్ మంజు, అంగడి అంజి , సిటీ ఆంజనేయులు,డైరీ శ్రీరామప్ప, సైఫుల్ల,మూర్తి, తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

## నూతన మండల కన్వీనర్ వన్నారెడ్డిని సన్మానించిన కూటమి నాయకులు

**కనేకల్ నవంబర్ 22 ప్రభాతవార్త**



తెదేపా కన్వీనర్ను సన్మానిస్తున్న కూటమి నాయకులు

కనేకల్ మండల నూతన కన్వీనర్‌గా ఎర్రగుంట అక్కిరెడ్డి వన్నారెడ్డి నియామకాన్ని పురస్కరించుకుని శనివారం కూటమి నాయకులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వన్నారెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో మండల అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి, కనేకల్ మండలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వన్నారెడ్డి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం బీజేపీ అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి, రచుమర్రి పంచాయతీ సర్పంచ్ పి. రుద్రముని, స్టోర్ డీలర్ వస్కేరప్ప, టిడిపి సీనియర్ నాయకులు వై. తిప్పేస్వామి, నాగేష్, దురుగన్న, మొండి శివన్న, విరుపాక్షి, కోరి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోట్లను రద్దు చేయాలి..

**కొత్తచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోట్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ అన్నారు సిఐటియు ఆధ్వర్యంలో కొత్తచెరువు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పొట్ట కొట్టేలా ఈ లేబర్ కోట్ల ఉన్నాయన్నారు. అసంఘటిత కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి చేనేత రంగం కావచ్చు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కావచ్చు ఆశ వర్కర్లు అంగనవాడి వర్కర్లు సివిల్ సప్లై కార్మికులు పట్ల ఈ చట్టాలు వ్యతిరేకంగా ఉన్నాయని ఈ చట్టాల వల్ల కార్మికుల ఉపాధి లేకుండా పోతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఉన్న చట్టాలనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రోజువారీ కూలీలు కూడా ఈ చట్టాల వల్ల నష్టపోయే ప్రమాదం ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం కె. ముత్యాలు, సిఐటియు నాయకులు గంగాధర్, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు వెంకటేష్, ఐద్వా నాయకురాలు శ్రావణి షబానా, భవన నిర్మాణ కార్మికుల లక్ష్మన్న నాగభూషణ ఆటోరంగ నాయకులు శంకర్ రెడ్డి రైతు సంఘం నాయకులు బ్యా ల్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కొత్తపల్లి లో స్వామిత్వ కార్యక్రమం

**గుమ్మఘట్ట నవంబర్ 22 ప్రభాతవార్త**



నోటీసు అందజేస్తున్న ఎంపిడిఓ జయరాములు

రాష్ట్ర ప్రభుత్వం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా స్వామిత్వ గ్రామసభ మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగినది ఈ గ్రామం యందు 201 మంది ఇంటి యజమానులు నోటీసులు జారీ చేయడమైనది అందులో ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నచో పంచాయతీ అభివృద్ధి అధికారి వారికి తెలియపరచవలసిందిగా తెలపడం అయినది ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారీ ఎన్ హేమంత్ రాజు మరియు మండల హౌసింగ్ ఇంజనీరు రామ్మోహన్ గ్రామ సర్వేయార్ బాలరాజు గ్రామ నాయకులు రామాంజనేయులు పాల్గొనడం జరిగినది మరియు ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరు ఇంటి పన్ను స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఆన్లైన్లో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఎంపిడిఓ జయరాములు తెలిపారు.

## ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ; సిడిపిఓ నాగమణి

**కనేకల్/బొమ్మనహల్ నవంబర్ 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సిడిపిఓ నాగమణి

ఆడపిల్లలను రక్షితం ఆడపిల్లలను చదివిద్దాం అంటూ ప్రతి కుటుంబంలోనూ మార్పు రావాలని సిడిపిఓ నాగమణి విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. బేటీ బచావో బేటీ పడావో స్కీం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం లో భాగంగా యాక్షన్ ప్లాన్ 202526 ప్రకారం, నవంబర్ నెల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా బాల్య వివాహాలు మరియు బాలలహక్కులపై అవగాహన కార్యక్రమం శనివారం బొమ్మనహల్ మండలం, బొమ్మనహళ్ గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సిడిపిఓ నాగమణి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ బాలిక చదువుకుంటే కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. బాలికలకు సమాన హక్కులు, రక్షణ ,విద్య మరియు అవకాశాలు తప్పనిసరిగా అందాలనీ బాల్య వివాహాల నివారణ, బాలికలపై హింస, ట్రాఫికింగ్, లైంగిక వేధింపుల వంటి సమస్యలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు బాల్య వివాహం జరిపినా ప్రోత్సహించినా చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలుశిక్ష మరియు ఒకలక్ష రూపాయలు వరకుజరిమానా విధించబడును అన్నారు. అలాగే బాలికలకు స్వీయ రక్షణ, గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, బాలికల విద్య పోషణ ప్రాముఖ్యత గురించి తెలియజేయడమైనది. అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలికలను ప్రోత్సహించి వారు ఏ రంగంలో ఆసక్తి చూపితే ఆదిశగా ముందుకు సాగేందుకు సహకరించాలన్నారు. బాలికల హక్కుల అర్థం బాలిక పుట్టిన క్షణం నుండి ఆమెకు లభించే హక్కులను బాలికల హక్కులు అంటారు. వీటిలో విద్య హక్కు ఆరోగ్యం మరియు పోషకాహారం హక్కు రక్షణ మరియు భద్రత హక్కు వ్యక్తిగత అభివృద్ధి హక్కు వివక్ష లేకుండా సమాన అవకాశాలు పొందే హక్కు ఆమె పెద్దయినా చిన్నదైనా సమాజం ఇచ్చే గౌరవం, భద్రత అనేవి ఆమె హక్కులు అని గుర్తు చేశారు. బాల్య వివాహం అర్థం18 సంవత్సరాల కంటే తక్కువ వయసులో అమ్మాయిలేదా 21సంవత్సరాల కంటేతక్కువ వయసులో అబ్బాయిని వివాహంచేయడాన్ని బాల్యవివాహం అంటారు. బాల్యవివాహం వల్ల కలిగే అనర్ధాలు విద్య ఆగిపోవడం ఆరోగ్య సమస్యలు మానసిక ఒత్తిడులు భవిష్యత్తులో అవకాశాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ కమలమ్మ ఉపాధ్యాయులు విద్యార్థినుల ఎంపీసీ రంగయ్య అంగన్వాడీ సిబ్బంది, అరుణ,మంజుల బాయి, శైలజ పాల్గొని బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గ్రామసభ

**ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష**



ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఆత్మ పిడి సలీం భాష..

**విడపనకల్లు నవంబర్ 22 ప్రభాతవార్త..**

విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలో ఆత్మ పిడి సలీం భాష ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మ పిడి సలీం భాష మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీలో ఇకేవైసి అప్డేట్ చేసుకోవాలని. జాబ్ కార్డులో తప్పులు ఏమన్నా ఉంటే సరి చేసుకొని అకౌంట్ బుక్కు జాబ్ కార్డు ఈకేవైసీ ఆధారిత సమస్యలు లేకుండా ఉండేలా చూడాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్ టీఏ లకు ప్రజలకు తెలియజేశారు. రైతులు 100 రోజుల పనులు సకాలంలో అయిపోయే లా పనులు కనిపిసు. గ్రామ ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ లో పళ్ళ తోటలు పెంపకాము. మరియు ఫారం ఫండ్ గుంతల గురించి ప్రోత్సాహం కల్పించేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి సలీం భాష, సర్పంచ్ తిప్పా రెడ్డి, ఎంపీడీవో రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ముజామిల్, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## లేబర్ కోడ్ నోటీస్ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిఐటియు

**పెనుకొండ నవంబర్ 22 ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి అమలు చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బాబావలి, నాగరాజు, వ్యవసాయకర్మ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను హరించి పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికే బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు, ఒకవైపు దేశంలో కార్మికుల పరిస్థితులు దిగజారి పోతుంటే ఇంకోవైపు మన దేశంలో పెట్టుబడిదారుల కార్పొరేట్ల ఆస్తులు కొండల్లాగా పెరిగాయి అన్నారు, ఈ లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాట్యూటీ పొందే హక్కును కోల్పోతారన్నారు, పెట్టుబడిదారులు తమ ఇష్టానుసారంగా పరిశ్రమలను మూసుకోవచ్చుని ఈ లేబర్ కోడ్లో పొందుపరిచారని అలాగే కార్మికుల ఉద్యోగ భద్రత, జీతభత్యాలకోసం యాజమాన్యం దయాదక్షిణాలమీద ఆధారపడాల్సి వస్తుందని. కార్మికులను నష్టం కలిగించే ఈ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బావమ్మ,తిప్పన్న, వెంకట్రాముడు, నరసింహ, ఓబి, ఆనంద్, వలి, ఓబులేసు, హనుమంతు, తిప్పన్నా, హనుమంతు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నూతిమడుగు గురుకులంలో శుద్ధి జల కేంద్రం ఏర్పాటు



మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కంబదూరు, నవంబర్ 22 , ప్రభాతవార్త**

వార్త ప్రభావం

కంబదూరు మండలం నూతిమడుగు ఏపీ ఆర్ ఎస్ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు బోరు నీరే దిక్కు అనే కథనం ఈనెల 4వ తేదీన వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన పాఠశాల సిబ్బంది ఎట్టకేలకు సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ,ముత్తూట్ ఫైనాన్స్ ఆర్థిక సహాయంతో శనివారం మినరల్ వాటర్ ప్లాంట్ ను 1.70 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలలో శనివారం నూతనంగా ఏర్పాటు చేశారు. వెయ్యి లీటర్ల సామర్థం కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్ ను దాతలు సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 470 మంది విద్యార్థులకు మినరల్ వాటర్ అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన సంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ మేనేజర్ లక్ష్మినారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ జయప్ప తదితర సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధి జల పరికరం →

## నేటి నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు

-సర్వాంగ సుందరంగా ముస్తాబైన దేవస్థానం

-26న షష్ఠి బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం

-27న వసంతోత్సవంలో ముగియనున్న ఉత్సవాలు



ప్రత్యేకాలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మూలవిరాట్ దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర తదియ ఈనెల 23వ తేదీ ఆదివారం నుంచి స్వామివారి షష్ఠి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 5 రోజులపాటు జరిగే ఉత్సవాలకు దేవస్థానం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, కార్యకర్తలు కె.రామారావు, పి.శివకుమార శర్మ, కె.కె.ప్రసాద్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...23న ఆదివారం తదియ గురుప్రార్థన, సుప్రభాతసేవ, గణపతిపూజ, పుణ్యావాచనం, నాంది పంచగవ్యప్రాశనము, రక్షాబంధనం, కలశస్థాపన, స్వామివారికి పంచఫలములతో, 11 కేజీల తేనేతో విశేష అభిషేకం, సాయంత్రం ధ్వజారోణం కార్యక్రమాలు జరుగనున్నాయి. 24న సోమవారం చవితి ఉదయం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి అష్టోత్తర శత (108) పచ్చి టెంకాయల జలముతో అభిషేకము, లక్ష్మినారాయణస్వామి హోమం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం నవనాగ పూజ, కుంకుమార్చన జరుగుతాయి. 25న పంచమి మంగళవారం స్వామివారికి 108 లీటర్ల పాలతో శతరుద్రాభిషేకం, నవగ్రహ పరస్పర రుద్రస్వహాకారము, సాయంత్రం లగ్నపత్రిక,నాగమండలారాధన, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగనున్నాయి. 26న షష్టిబుధవారం స్వామివారి మూలవిరాట్‌కువిశేష అలంకారము, సుబ్రమణ్య, గాయత్రీ హవనము, అభిజిత్ లగ్నంలో స్వామివారి కళ్యాణోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం, డోలనోత్సవం కార్యక్రమాలు జరుగనున్నాయి. 27న సప్తమి గురువారం స్వామివారికి అభిషేకం, కలశ ఉద్వాసన వసంతోత్సవం, ధ్వజ అవరోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం సామూహిక కుంకుమార్చన, ప్రతిరోజూ కాలసర్ప దోషశాంతి, రాహు, కేతు, కుజగ్రహముల దోషము కలవారికి శాంతి కార్యక్రమాలు, కాత్యాయనీ వ్రతం జరుగనుంది.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**గుత్తి,నవంబర్ 22, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వక్తలు

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించాలని ప్రొఫెసర్ సురేష్ బాబు, ఎంబీఏ కళాశాల కరస్పాండెంట్ రెస్సెల్ కిరణ్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెస్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే ను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కళాశాలలో క్రమశిక్షణతో పట్టుదలతో అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించి కళాశాలకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు అనంతరం కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు విద్యార్థులు డాన్సులతో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నీలిమ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీనాక్షి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రొళ్లలో పనులు గుర్తింపునకు గ్రామసభ

**రొళ్ల నవంబర్22 ప్రభాతవార్త:**



గ్రామ సభలో మాట్లాడుతున్న ఏపీవో ఓబుల్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్త పనుల గుర్తింపునకు మండలంలోని అన్ని పంచాయతీలలో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో మేజర్ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో 2025 26 ఆర్థిక సంవత్సరంకు పనులు గుర్తింపునకు ఏపీవో ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టబోయే పనులపై కూలీల సమక్షంలో అధికారులతో ఏపీవో చర్చించారు. అనంతరం ఏపీవో ఓబుళ్లప్ప మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 78,383 మంది కూలీలు జాబ్ కార్డులు కలిగి ఉన్నట్లు తెలిపారు.అందులో 6973 ఈ కేవైసీ చేశారన్నారు.మిగిలిన 437 మంది వలస,మరణించిన వారి జాబ్ కార్డు తొలగించినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామ సభలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ కొత్త జాబ్ కార్డు కొరకు 164 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,టీఏలు మారే గౌడ్, స్వాతి, ఎఫ్ఏ లు రాజు, చంద్రప్ప, ఉదయ్ ,మురళి, మూర్తి, టిడిపి నాయకులు నాగరాజు నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నజీర్

**గుడిబండ నవంబర్ 22 ప్రభాతవార్త**



నజీర్ అహ్మద్

మండల పరిధిలోని రాళ్ళపల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నజీర్ అహ్మద్ మడకశిర నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కారణమైన ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి వ్యక్తిగత నైపుణ్యం అలవరుచుకోవాలి - ఏపీసీ శైలజ




ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

"పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే, ప్రతి ఒక్కరూ పుస్తక జ్ఞానంతో పాటు, వ్యక్తిగత నైపుణ్యతలో కూడా తప్పక రాణి ంచాలని, ఉపాధి అవకాశా లను అందిపుచ్చుకోవ డానికి నైపుణ్యమే అసలైన పెట్టుబడి అని సమగ్ర శిక్షణ అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీలు, విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 800 మంది విద్యార్థులు 250 ప్రాజె క్టు నమూనాలు రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీసీ శైలజాతోపాటు డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు జిల్లా ఒకేషనల్ అధికారి వెంకటరామ నాయక్, జిసిడిఓ కె.కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యక్తిగత నైపుణ్యాలు ఉంటే, ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా సొంతంగా వ్యాపారం లేదా ఉపాధిని సృష్టించు కోవచ్చు (ఉదాహరణకు, మీరు చెప్పిన బ్యూటీషియన్ లేదా ఫుడ్ ప్రాసెసింగ్ నైపుణ్యాలు). జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సా హంగా పాల్గొని, ఒకరిని మించి ఒకరు ప్రాజెక్ట్ నమూనాలు రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు.

# అంగన్వాడి సెంటర్ లో ఈసీసీఈ డే కార్యక్రమం



మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీదేవి

కూడేరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని శివరాంపేట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్‌లో ఈసీసీ ఈ డే కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ శ్యామల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా సీడీపీఓ శ్రీదేవి, కో ఆర్డి నేటర్ రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల చదువుతోపాటు వారి ఎదుగుదల గురించి, వారి హక్కుల గురించి, బాల్య వివాహాల గురించి తల్లులతో చర్చిం చారు. ప్రతి రోజు పిల్లలను అంగన్వాడి సెంటర్‌కు పంపించాలని సూచిం చారు. అనం తరం చేతి శుభ్రత, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగస్తులను భయబ్రాంతులకు గురిచేస్తున్న వైసీపీ నాయకులు

## యదేచ్ఛగా అధికారుల కుర్చీల్లో కూర్చుని విధులు నిర్వహణ - ఖండించిన టీడీపీ నాయకులు





సచివాలయ ఉద్యోగులకు బదులుగా వైసీపీ నాయకులు కుర్చీలో కూర్చున్న వారిని నిలదీస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం నవంబర్ 22 ప్రభాతవార్త

సచివాలయ ఉద్యోగస్తుల స్థానాలలో వైసీపీ నాయకులు కూర్చొని విధులు నిర్వహిస్తున్న తీరు అందరిని ఆశ్చర్యపరిచిందని టిడిపి నాయకులు ఆరోపించారు. నగరంలోని 59వ డివిజన్ 72వ సచివాలయంలో అధికారులను లేపి మరి 50వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ శేఖర్ బాబు అనుచరులు విధులు నిర్వహిస్తున్నారు. అధికారంలో భయబ్రాంతులకు గురిచేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని సచివాలయం వాపోయారు. శనివారం72వ సచివాలయంను టిడిపి నాయకులు సందర్శించారు. ఈ క్రమంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. 51 డివిజన్ 72వ సచివాలయంలో సదరం సర్టిఫికెట్లు, ఇలా పట్టాలు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి ప్రజల నుంచి వైసీపీ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఎవరు ఎలాంటి డబ్బులు అడిగిన ఇవ్వకూడదని ప్రజలకు అధికారులకు టిడిపి నాయకులు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వైసిపి కార్పొరేటర్ శేఖర్ బాబు, అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి నాయకులు అమిలినేని నరేంద్ర చౌదరి, సంజీవ, టైలర్ శ్రీన తదితరులు పాల్గొన్నారు.

# పాములాయి గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పరిశీలన

**అనంతపురం రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త :**



వాటర్ ట్యాంక్ ను పరిశీలిస్తున్న దృశ్యం.

అనంత రూరల్ మండలం సోముల దొడ్డి పంచాయతీ పాములాయి గ్రామంలో జేసీ నాగిరెడ్డి నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరికుమార్ రాచానపల్లి పిఎసి చైర్మన్ రఘు తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జేసీ నాగిెండ్డి నిధులతో అరా కొరగా నిర్మించి వదిలేయడంతో వాటి క్వాలిటీని పరిశీలించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరగా నేడు గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యటించి గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంకును పరిశీలించడం జరిగిందన్నారు.

# 29 న మండల సర్వసభ్య సమావేశం

**అనంతపురం రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**



ఎంపీడీవో దివాకర్

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29 వ తేది శనివారం సర్వసభ్య సమావేశం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని కావు న మండలంలోని ఎంపిటిసిలు, జెడ్స్ టిసి, సర్పంచులు, మండల స్థాయి అధికా రులు, పంచాయితీ కార్యదర్శులు అందరు హజరు కావాలని ఎంపిడిఓ దివాకర్ తెలిపారు. అదే విదంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలకు సమాచారం తెలియజేసి వారు సకాలంలో సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రుషి స్పంగముని జ్ఞాపకార్థం అన్నదానం

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల క్రాస్ వద్ద రుషి స్పంగముని శ్రీ రంగరాయల జ్ఞాపకార్థం 21వ శనివారం పూజా కార్యక్రమం నిర్వ హించి అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రామ్‌చరణ్ యా దవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి శింగనమల గ్రామానికి చెందిన పూల గోవిందు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ఆర్థిక చేయూతనందించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ భాస్కర్, ఉల్లికల్లు రంగారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# మాజీమంత్రి శైలజనాథ్ మాతృమూర్తికి ఘనంగా అంత్యక్రియలు

## - పలూవూరు ప్రముఖుల సంతాపం - డాక్టర్ శైలుకు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి - కన్నీరు మున్నీరుగా ఏడ్చిన డాక్టర్ శైలజనాథ్



వైకుంఠ రథంలో గంగమ్మ పార్థివ దేహాన్ని తరలిస్తున్న దృశ్యం



కన్నీరు మున్నీరు అవుతున్న డాక్టర్ శైలజానాథ్

అనంతపురం, నవంబర్ 22, ప్రభాతవార్త బ్యూరో

శింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ (81) మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసి శైలు కుటుంబానికి ప్రాణ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున ఇక్కడి వారి స్వగృహంలో హఠాన్మరణం చెందిన గంగమ్మకు మాజీ మంత్రి శైలజనాథ్‌తో పాటు మరో ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గంగమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారిలో జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి, తాడిపత్రి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పెద్దారెడ్డి, సింగనమల నియోజకవర్గం నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల గోకుల్ నాథ్ రెడ్డి, బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డితోపాటు పుట్లూరు ఎల్లనూరు బుక్కరాయ సముద్ర ం మండల నాయకులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే గురునా థ్‌రెడ్డి సోదరుడు బి.ఎర్రిస్వామి రెడ్డి, అనంతపురం అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దాదా గాంధీతో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు బి.రమేష్ గౌడ్‌తోపాటు పలు వురు డాక్టర్లు వైద్య కళాశాల ప్రొఫెసర్లు ఉన్నారు. శనివారం సాకే గంగమ్మ పార్థివ దేహానికి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం ఉదయం గంగమ్మ మృతదేహానికి అభిమానులు, బంధువుల శోకసముద్రం మధ్య అంతిమయాత్ర శైలజనాథ్ ఇంటి నుండి బయలుదేరి జేఎన్టీయూ రోడ్‌లోని స్మశాన వాటికకు చేరుకుంది అంతి మయాత్రలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ కన్నీరు ఏడ్చడంతో తోటి నాయకులు, కార్యకర్తలు సముదా యించడం కనిపించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గేయానంద్, శైలజనాథ్ సతీమణి ప్రొఫెసర్ డాక్టర్ మోక్ష ప్రసన్న వారి కుమారుడు డాక్టర్ సాకే రిత్వి క్, సీనియర్ పాత్రికేయులు రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, తలారి రామాం జనేయులు, ప్రముఖ కాంట్రాక్టర్ బి.రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలి

## - మావోయిస్టులను లొంగిపోతామని తెలుపుతున్న ఎన్కౌంటర్ పేరుతో చంపడం దుర్మార్గం - దేశంలో ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితిలో రావచ్చు - పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టులను కోర్టుకు హాజరుపరచాలి - మావోయిస్టులతో చర్చలు జరపాలి - వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో టవర్ క్లాక్ వద్ద నిరసన




అనంతపురం నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేయడానికి ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో టవర్ల క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర సిపిఐ ఎంఎల్లే లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో కొన్ని రోజుల్లో దేశంలో నక్సలిజా న్ని అంతం చేస్తామని నరేంద్ర మోడీ అమిత్ షా తెలియజేస్తున్నారని వాటి పేరుతో మావోయిస్టులతో చర్చలు జరపకుండా బూటకపు ఎన్‌కౌంటర్లు చేయడం దుర్మార్గపు చర్యని మండిపడ్డారు. కొన్ని రోజుల క్రితం హిడ్మా వారి నివాసానికి వెళ్లి వారి తల్లితో లొంగిపోవాలని హోం మంత్రి మాట్లాడినప్పటికీ వారి తల్లి హెడ్మాని లొంగి పోవాలని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం హిడ్మా లొంగిపోయిన కూడా అడవులలో ఎన్కౌంటర్లలో మరణించారని చెప్పడం సరైనది కాదన్నారు. హిడ్మా ప్రభుత్వంకు లొంగిపోయినప్పటికీ అడవులలోకి తీసుకొని ఎన్కౌంటర్ చేశారని ఈ ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని పేర్కొన్నారు. మావోయిస్టులు మేము చర్చలకు సిద్ధము లొంగిపోతామని చెబుతున్నప్పటికీ వారితో చర్చలు జరపకుండా ఎన్కౌంటర్లు చేయడం సరైనది కాదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యక దేశంలో మనుషులను పట్టుకొని కాల్చి చంపడం వ్యతిరేకమని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ల పైన న్యాయ విచారణ జరిపించాలని తెలిపారు.. ఈ మధ్యకాలంలోనే లొంగిపోయిన మావోయిస్టులను కోర్టులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఆపరేషన్లు ప్రజాస్వామ్య విలువలను నాశనం చేస్తున్నాయని హెచ్చరించారు. భారతదేశ ప్రజలు కూడా తిరుగుబాటు చేసే పరిషితులు రావచ్చని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రభుత్వాలను అడ్డుకునేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్, సంతోష్ కుమార్, కుల్లాయి స్వామి, చిరంజీవి, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, నాయకులు వాలి, పరశు రాముడు, న్యూ డెమోక్రసీ నాగరాజు, కృష్ణ, వీరనారప్ప, ఎస్‌యుసిఐ నాయకులు తబ్రేజ్, సురేష్, వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి వేడుకలను జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి



కార్యక్రమానికి హాజరైన నాయకులు కార్యకర్తలు

రాప్తాడు, నవంబర్ 22 ప్రభాతవార్త

శనివారం రాప్తాడు మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి దగ్గర రాప్తాడు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ..ఇప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సూపర్ సిక్స్ పేరిట ఆరు పథకాలని హామీ ఇచ్చారు. ఆరు పథకాలలో 4 పథకాలు అరకొరగా అమలు చేసి మిగతా రెండు పథకాలకు మంగళ హారతి ఇచ్చారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి రామకృష్ణ గవాయి పైన సనాతన వాది దాడి కి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక గా పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాలకు అనంతపురం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ కృష్ణ, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.యల్. రామాంజనేయులు, రాప్తాడు నియోజకవర్గం కార్య దర్శి ఎం రమేష్, నియోజక వర్గ సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృ ష్ణ,రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నారెడ్డి, రైతు సంఘం నాయకులు నగేష్, అనంత పురం రూరల్ మండల కార్యదర్శి నరేష్ సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ, రాప్తాడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్రీకాం త్,రాకెట్ల రాము, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి చలపతి, మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి, శాఖ సెక్రెటరీలు అజయ్, అక్కలప్ప, నల్లప్ప, ప్రసాద్,రఫీ, పెద్దన్న, నారాయణస్వామి, జి.పి.ఓబులేష్ కాలనీల నాయ కులు మహేంద్ర, నాగభూషణ, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## - విద్యాశాఖ మంత్రిని కలిసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం



మంత్రి నారాలోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు ఇచ్చిన టువంటి హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారాలోకేష్‌ని ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. విద్యాసంస్థలలోకి విద్యార్థి సంఘాలు అనుమతించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సర్క్యులర్‌ని వెనక్కి తీసుకొని కొన్ని సవరణలు చేస్తామని నారాలోకేష్ తెలిపారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పిపిపి విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు తీసుకువచ్చిన డిమాండ్‌ను, 107 108 జీవోలను రద్దు అంశంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఈ అంశం పైన ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో చేయలేమని తెలపడం జరిగిందన్నారు. దీనిపైన విద్యార్థి సంఘాలుగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యా రంగంలో ఉన్న పలు సమస్యలపై వి ద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌తో సుదీర్ఘంగా రెండు గంటల పాటు ఏఐ ఎస్ఎఫ్ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు చర్చిం చారని పేర్కొన్నారు.

# అరటి రైతులను అప్పులు పాలు కాకుండా ఆదుకోండి !

## - సిఐటియు, రైతు సంఘం నాయకులు !



అరటి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 22 ప్రభాతవార్త

శనివారం రాప్తాడు మండల పరిధిలోనే పరసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి అరటి తోటలను కౌలు రైతు సంఘం రైతు సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది రెండు రోజుల క్రితం గొందిరెడ్డిపల్లి గ్రామం సీనయ్య అనే అరటి రైతు మూడెకరాములు పంట చేతికొచ్చిన తర్వాత గిట్టుబాటు ధర లేదని వ్యాపారస్తులు ఎవరు రాలేదని పంట కోయడానికి కనీసం కూలి కూడా గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదని యంత్రాలతో అరటి తోటను దున్నేశాడని తెలుసుకొని పరిశీలించడం జరిగింది. అలాగే పర్సన్నాయిపల్లి రైతు నాగిరెడ్డి ఆరు ఎకరములు అరటి పంట ప్రస్తుతం కోత దశలో ఉన్నది ఎకరాకు దాదాపు రెండు లక్షల రూపాయలు దాకా పెట్టుబడి అయింది అన్నాడు పంటను కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం చేత ఆ పంటకు మందులు కానీ వాటర్ గానీ వదలకుండా వదిలేయడం జరిగింది కారణం ఈ నీరు మందులు ఇవ్వడం వలన పంట తొందరగా పాకానికి వచ్చి దెబ్బతిని పోయే పరిస్థితి ఉంది కనీసం 15, 20 రోజుల్లో ఆగితే మార్కెట్ ధర ఏమైనా పెరుగుతుందని ఆశతో అలాగే వదిలేసాము అని చెప్పారు నిజంగా ప్రభుత్వం అనేది ఉంటే సాంకేతిక పరిజ్ఞానం గురించి చెప్పే ప్రభుత్వం సచివాలయాలు అందుబాటులో ఉండి జిల్లాలో అరటి పంట ఎంత సాగయింది దిగుబడి ఎంత వస్తుంది మార్కెట్ గిట్టుబాటు ధర పరిస్థితి ఏమిటి? ముందస్తు అంచనా అంటే ఈరోజు అరటి రైతాంగానికిపంట బజారుపాలు అయ్యే పరిస్థితి ఉండేది కాదు ప్రభుత్వం ఎక్కడ కూ డా రైతాంగ సమస్యల పరిష్కా రం కోసం ఆలోచించే పరిస్థితి లేదు. అందువలన ఇప్ప టికైనా ప్రభుత్వ హాస్టల్లో ఆసు పత్రులకి ప్రభుత్వమే మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధర కనీసం కేజీ ..10 కల్పించి ఆ విధంగా సరాపర చేసి నట్లయితే కొంత వరకైనా అరటి రైతాంగాన్ని అపుల పాలు కాకుండా కనీసం పెట్టుబడి పెట్టిన దాంట్లో సగమై న వస్తుందని చెప్పి తెలియజే శారు అందువ లన వెంటనే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అరటి రైతులకు భరోసా ధైర్యాన్ని ఇచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించి మనోవేదనకు, అప్పులకు గురికాకుండా రైతాంగం ఆదుకోవాలని ప్రజా సంఘాలుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలా ప్రభుత్వం ఆదుకొని పక్షంలో భవిష్యత్తులో అరటి రైతాంగం కోసం జిల్లాలో ఉన్న ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి న పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు రైతులు విష్ణువర్ధన్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సి.వెంకటేష్, అలంకరాయుని రంగారెడ్డి, కోళ్ల శ్రీనివాసులు, నాగిరెడ్డి, పెద్దరాజు, పూజారి నారాయణస్వామి, ఎం.ఆదినారాయణ, సుధాకర్, పవన్, నారాయణస్వామి, కల్లప్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత మథర్స్ మిల్క్ బ్యాంక్ ఓ అద్భుతం

## - పసికందులకు సేవలు అరదించడం అంటే దేవునికి సేవలు చేయడమే - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



చిన్నారిని బుజ్జగిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

పసికందుల ఆకలి తీర్చడం దైవ కార్యంతో సమానమని, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. ఎంపి అంబికా లక్ష్మినారాయణ నిధులతో జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రిలో ఏర్పాటు చేసిన మథర్స్ మిల్క్ బ్యాంకును ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్క్ బ్యాంకులో లభి స్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తల్లులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ఇక్కడ పని చేయడాన్ని ఉద్యోగులు అదృష్టంగా భావించాలన్నారు. అనంత మిల్క్ బ్యాంకు సేవలు అని కితాబు ఇచ్చారు. రాష్ట్రంలో అనంతపురం, తిరుపతి, కాకినాడలో మూడు మిల్క్‌బ్యాంకులు ఉండగా జిల్లాలో ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంకుకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని తెలిసి ఆమె సంతోష పడ్డారు. మథర్స్ మిల్క్ బ్యాంకు ఏర్పాటు ఆవస్యకతను తల్లులకు వివరించి వారిని చైతన్య వంతులను చేసి ఎక్కువ లీటర్ల పాలు సేకరణకు కృషి చేస్తున్న ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత, వారి సిబ్బందిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రశంసించారు. ఇప్పటి వరకు ఎంత మంది తల్లులు పాలిచ్చారు, ఎక్కువ పాలు ఇచ్చిన తల్లులు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. పా లు ఇచ్చి సహకరిస్తున్న మాతృ మూర్తుల ందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మథర్స్ మిల్క్ బ్యాంకుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. మాతా శిశువుల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, ప్రభుత్వ పరంగా కూడా అనంత మథర్స్ మిల్క్ బ్యాంకు అవసరమైన సహాయ సహకరాలు అందిం చేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు.

# మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులకు అనేక ఉపయోగాలు

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



డిక్షనరీని బహుమతిగా అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని త్వరలో అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి నియోజక వర్గం నుంచి ఎన్నికైన ముగ్గురు విద్యా ర్థులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపికైన విద్యార్థులకు బహుమతిగా డిక్షనరీలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ఎన్నికైన ముగ్గురు విద్యార్థులలో నియోజకవర్గం నుంచి ఒకరు మాక్ అసెంబ్లీకి వెళ్లనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే సభావిధానాన్ని తెలియజేసే విధంగా మాక్ అసెంబ్లీ నిర్వహించడం వల్ల విద్యార్థులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని, భవిష్యత్తులో వారు మంచి రాజకీయ జ్ఞానం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమం చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేద్దాం

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి కోటి సంతకాల ప్రతులను అందజేస్తున్న వైసిపి నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేద్దామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగం గా 24వ డివిజన్ కార్పోరేటర్ మీనాక్షమ్మ ఆధ్వర్యం లో డివిజన్ నాయకులు ప్రజల నుంచి సేకరించిన సంతకాల ప్రతులను శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ.. సమిష్టిగా పని చేసి పిపిపి విధానం వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని వివరించి ప్రజల నుంచి సంతకాలు చేయించిన నాయకులను అభిన ందించారు. ఇదే స్ఫూర్తితో పని చేసి రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధ ం కావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం దిగి వచ్చి పిపిపిని రద్దు చేసేవరకు వైసిపి పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు నాగార్జున రెడ్డి, రెడ్డప్పరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామకృష్ణ, వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, వంశీ, మోసయ్య, వలీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కూచ్ బెహార్ అండర్-19 క్రికెట్ టోర్నీ

అనంతపురం సిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా ఆదివారం నుంచి బిసిసిఐ కూచ్ బెహార్ అండర్-19 ట్రోఫీ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు ఏడిసిఎ కార్యదర్శి బీమలింగారెడ్డి పేర్కొన్నారు. ఆర్డిటి క్రీడా మైదానంలో ఒరిస్సా క్రికెట్ అసోషియేషన్, ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ అండర్-19 టోర్నీ నాలుగు రోజులపాటు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే ఈ టోర్నీకి ఇరు జట్ల క్రీడాకారులతోపాటు మ్యాచ్ రెఫరీలు శనివారం గ్రౌండ్‌ను పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల మ్యాచ్ రెఫరీలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరుజట్ల క్రీడాకారులు శనివారం ప్రాక్టీస్ చేశారు. టోర్నీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఏడిసిఎ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు.

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **278 to 288/NCAP/General Funds 2025-26/TO** |
| 2. | Scope of work | Providing of CC Road & BT Roads, Interlocking pavements and providing Tractors with Trilors on hire basis in various places in the town. |
| 3. | No. of Works | **9 Nos.** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 2.40 to 49.00 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

04ATP22_04ATP22.qxd 22-11-2025 PM 10:59 Page 1






# ఎడిసిఎ ఎన్నికలకు సన్నద్ధం

## - రేపటి నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

అనంతపురం సిటీ, నవంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోషియేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ప్రస్తుత పాలక వర్గ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్‌లను ఎన్నుకోవాల్సి ఉంది. అందులో భాగంగానే 24న నామినేషన్ల దాఖలు, 25న నామినేషన్ల పరిశీలనతోపాటు అదే రోజు బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ౕదల చేయనున్నారు. 26న నామినేషన్ల ఉప సంహరణ నిర్వహించనున్నారు. 29న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. కాగా ఏకగ్రీవంగా కమిటీ ఎంపికకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.




# బాబా బోధనలు ప్రపంచానికి మార్గదర్శకాలు

## - శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

నల్లమాడ నవంబర్ 22 ప్రభాతవార్త,

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధనలు ప్రపంచానికి మార్గదర్శకాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శనివారం శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఎయిరపోర్టు నుంచి నేరుగా ప్రశాంతి నిలయానికి చేరుకొని శ్రీ సత్య సాయిబాబా మహా సమాధిని దర్శించుకుని పూలమాలలు సమర్పించారు. అనంతరం పూర్ణ చంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది మురుము పాల్గొని మాట్లాడారు. లవ్ ఆల్ సర్వ్ ఆల్ మానవసేవయే మాధవసేవ అంటూ బాబా దేశానికి మార్గదర్శకం చేశారని తెలిపారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న ఉచిత విద్య, వైద్య సేవలు, తాగునీటి ప్రాజెక్టులు ఆదర్శప్రాయం అని కొని యాడారు.

శ్రీ భగవాన్ హత్య సాయి బాబా విలువలతో కూడిన ఉచిత విద్యా వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ విద్యా వ్యవస్థల ద్వారా ఎంద రికో ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంద న్నారు. ఇక్కడి విద్యార్థులు విజ్ఞానంతో పాటు సేవా భావాన్ని అలవర్చుకొని సమాజానికి తోడుపాటును అందిస్తు న్నారన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిది ద్దడంలో ప్రతి పౌరుడు, ప్రతి సంస్థ కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి పిలు పు నిచ్చారు. ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వ ర్యం లో రాష్ట్రపతి ద్రౌపది మురుము కు పూర్ణకుంభంతో స్వాగతం పలికా రు. కనీవిని ఎరుగని రీతిలో జయంతి వేడుకలుఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు కనివిని ఎరుగని రీతి లో నిర్వహించడం ఆనందంగా ఉందని అనంతపురం పార్లమెం టు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది మురము చేసిన ప్రేరాత్మక ప్రసం గం అందరిలో సేవాభావాన్ని నింపింది అన్నారు.శ్రీ సత్య సాయి జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయిం చడంతో పాటు నిధులు పాటు నిధులు విడుదల చేసి జయంతి వేడుకల విజయ వంతనికి ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రికి స్వాగ తం పలుకుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రశాంతి ఆడిటోరియంలో జరిగిన బాబా శతజయంతి వేడుకల్లో ప్రజా ప్రతినిధులు

# విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత

## పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాత కోసం లో మంత్రి లోకేష్

పుట్టపర్తి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త

విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44 స్నాతుకోత్స వం లో మంత్రి పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజం ౕయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. పుట్ట పర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయ న్నారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గారు ఈ స్నాతకోత్సవ కార్యక్ర మానికి హాజరుకావడం ప్రత్యేక గౌరవంగా ఇస్తున్నామన్నారు. అణకువ, నిజా యతీ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారం భమైన ఆయన ప్రయా ణం ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్‌కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అంౕది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యా త్మిక కింౕణం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వవిద్యా లయాని కే కాదు ప్రపంచా నికే మార్గనిర్దేశం. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడ ౕంబరత, త్యాగం నిండి ఉనా న్నయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవి ద్యాలయం బాబా దార్శనిక తకు నిదర్శ నంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురు కులం. ఇవే భారత భవిష్యత్ నాయ కులకు కావాల్సి న లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు.నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కేవలం మేధావులనే కాకుం డా స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యా సంస్థలు అవసరం. శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థలలో ముందువరుసలో ఉంది. ఈ పవిత్ర విశ్వవి ద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. ముందుకు సాగండి ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారతదేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.



స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# సత్యసాయి సిద్ధాంత సూత్రాలే నిజమైన విద్య

## - పరిశోధనారంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు - ఉపరాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి :

భగవాన్ సత్యసాయి బాబా సిద్ధాంతాలు సూత్రాలే నిజమైన విద్య అని భారత ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ వ్యాఖ్యా నించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్స వాల్లో భాగంగా శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ఉప రాష్ట్రపతి దర్శించుకున్నారు. అనం తరం శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకో త్స వంలో పట్టభద్రులైన వారికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా బంగారు పతకాలు, పట్టాలు అందిం చారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లా డుతూ, శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని కితాబు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశం నెంబర్1 స్థానంలో ఉంటుందని, పట్టభద్రు లుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వా ములు కాబోతు న్నారన్నారు. పరిశోధ నా రంగాన్ని ప్రోత్స హిస్తే ఉత్తమ ఫలితాలు కలుగుతాయన్నారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యు త్స వాల్లో పాల్గొన్నారని, దీనిని బట్టి బాబా ఎంతటి శక్తిమం తులనేది అర్థమ వుతుందన్నారు. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించి ందని, దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నా నన్నారు. కలలో కూడా ఊహిం చనంతటి గొప్ప సమాజాన్ని రూపొందిం చగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోం దన్నారు. ఏ యూనివర్శిటీలోనూ కన్పిం చినంతటి క్రమశిక్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ య్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుందన్నారు. కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చోవడం ఎక్కడా చూడలేదనీ, పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు, యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు తెలిపారు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్య ను అందివ్వడం గొప్ప విషయమన్నారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు, ఎంత మంది మంచి పౌరు లుగా తీర్చి ద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతో షాన్నిస్తోం దన్నారు. పపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట, భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట అన్నారు.దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారన్నారు. నరేంద్ర మోడి ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడి కాళ్లకు నమస్కారం పెట్టారని, 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేయడమే కారణమని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచిం దని, ఆధునిక విధానాలను పాటించాలని, సంప్రదాయాలను పాటించాలని, మన కోసం మనం బతకడం తో పాటు, ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం అన్నారు. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారిందని, నో టూ డ్రగ్స్ అంటు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాల్సి న ఆవశ్యకత ఉందన్నారు.



భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్



విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధకృష్ణన్

# సత్యసాయి విద్యార్థులు విశిష్ట విద్యా విధానానికి ప్రతిరూపాలు

## - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాత వార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ విద్యార్థులు బాబా విశిష్ట విద్య విధానానికి ప్రతిరూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ శతకోత్స వంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్స వానికి హాజరైనందుకు గౌరవంగా ఉందన్నారు. బోధనా మాధ్యమం క్రమశిక్షణ, ప్రేమ అనేవి విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీ సేవే అని సత్య సాయి బాబా చెప్పారని, ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలను ఆచరించాలన్నారు. భారతదేశం వేల సంవత్స రాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందన్నారు. "వసుధైక కుటుంబకం" అనేది శాశ్వత సందేశం, మన సంస్కృతికి గుండె వంటిద న్నారు. సత్యసాయి యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే పరిశోధనలపై ఇక్కడ బలమైన ప్రాధాన్యత ఉందన్నారు. సాయి సిద్ధాంతాన్ని, సూత్రాల ద్వారా అత్యుత్తమ యువ మేధావులను తీర్చి దిద్దుతున్నారన్నారు. 21వ శతాబ్దం భారతదేశానిదనీ, అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతు న్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం మనకు ఉందనీ, ఈ అనుకూలతలన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఉపయో గపడిందన్నారు. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తామన్నారు. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన ఏఐ, డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకం డక్టర్, రక్షణ రంగా లలోని పెట్టుబడులపై దృష్టి సారి స్తున్నట్లు తెలిపారు. సీఐఐ సదస్సులో రూ. 13.25 లక్షల పెట్టుబడులు తెచ్చా మని, 16 లక్షల ఉద్యో గాలు రానున్నాయ న్నారు. డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడు లను గూగుల్ పెట్టనుందనీ, వినూత్న ఆలోచనలకు వేదికగా ఆర్టీఐహెచ్ ఉందన్నారు. భారత దేశంలో తెలుగు వాళ్లు నెంబర్1గా ఉండేలా పని చేస్తున్నామన్నారు. సాయి సిద్ధాంతం అమలు చేస్తూనే, సాంకేతికత, ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. సాయి సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలనీ, సాయి బాబా స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీని రూపొందించేలా కృషి చేయాలన్నారు. కోయంబత్తూరు గాంధీగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు పేరుందనీ, ఆయన నిత్యం ప్రజలకు సేవ చేయాలని తపన పడుతుంటారన్నారు. ప్రస్తుతం సత్యసాయి జయంత్యుత్స వాలకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో సహా రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న వారంతా వచ్చారంటే అది సత్యసాయి బాబా గొప్పదనమే అన్నారు. పుట్టపర్తి అనేది సత్యసాయి బాబా ప్రవిత్ర భూమిగా పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న ఆర్.జె.రత్నాకర్

# అట్టహాసంగా శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ

## ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితాకు ఘన స్వాగతం పలికిన కలిపి గ్రామస్తులు - తండ్రి జ్ఞాపకార్థం భక్త కనకదాసు విగ్రహ వితరణ చేసిన మంత్రి సవిత

రొద్దం. నవంబర్ 22 ప్రభాత వార్త.

కురుబ కులస్తుల కోరిక మేరకు భక్త కనకదాసు విగ్రహాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తండ్రి మాజీ మంత్రి ఎస్ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం కలిపి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సవిత హాజరై మహిళలతో కలిసి బోనం ను తీసుకెళ్లి మొక్కుబడి తీర్చుకొని పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది కలిపి గ్రామానికి మంత్రి సవిత రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ తప్పేట్లతో ఆ ప్రాంతం మారుమొగింది కురుబ కులస్తులకు మంత్రి సవిత పూలమాల వేసి సన్మానించింది భక్త కనకదాసు విగ్రహావిష్కరణ అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి భక్త కనక దాసు చేసిన సేవలను కొనియడం జరిగింది కురుబలు అన్ని రంగాల్లో రాణి ంచి ఉన్నతమైన స్థానాలు పొందాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల తెదేపా నాయకులు మండల వ్యాప్తంగా కురుబలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



మహిళలతో కలిసి బోనాలను మోస్తున్న మంత్రి సవిత



కనకదాసు విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రి సవిత.



మంత్రి సవితకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కుల బాంధవులు

# నేడే రాప్తాడుకు వైఎస్.జగన్ రాక

## - తోపుదుర్తి వారి పెళ్లికి హాజరు - రాప్తాడులో భారీ ఏర్పాట్లు



నూతన జంట ఫైల్‌ఫోటో

అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం అనంతపురం సమీపంలోని రాప్తాడు మండల కేంద్రానికి రానున్నారు. రాప్తాడు మండలంలో రామనేపల్లికి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపానికి రానున్నారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి కుమార్తె డా.మోచితారెడ్డి–డా.తేజస్‌రెడ్డి వివాహ కార్యక్రమానికి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరై నూ తన దంపతులను ఆశీర్వదించనున్నారు. ఉదయం 11 గంటల ప్రాంత ంలో కళ్యాణ మండపానికి చేరుకుని నూతన దంపతులను ఆశీర్వదిం చనున్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో రాప్తాడు వద్దకు చేరుకుని పెళ్లి మండపంలో నూతన జంటను ఆశీర్వదించి ఆదివారం మధ్యా హ్నం తిరిగి వెళ్లనున్నారు. వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డితోపాటు వివిధ ప్రాంతాల నుంచి వైసిపి నేతలు, కార్యకర్తలు, మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మె ల్యేలు, మాజీ ఎమ్మెల్సీ లు ఇతర ప్రజా ప్రతినిధులు వివాహ కార్యక్రమానికి హాజరవుతుండటంతో తోపుదుర్తి సోదరులు రాజశేఖర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, చందు, ఇతర నాయకుకలు భారీ ఏర్పాట్లలో నిమఙ్నమయ్యారు. రాప్తాడు మం డల కేంద్రానికి దాదాపు ఒక కిలోమీటర్ వద్ద రామినేపల్లి రూట్‌లో భారీ సెట్టింగులతో వివాహ మండపాన్ని ఏర్పాటు చేయడంతోపాటు అక్కడ భోజన, ఫలహార సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకచర్యలు తీసుకున్నారు. రప్తాడు నియోజకవర్గంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వైసిపి కార్య కర్తలు, అభిమానులు, ఇతర స్థానిక నేతలు భారీ సంఖ్యలో వస్తుం డటంతో ఎటువంటి లోపం రాకుండా తోపుదుర్తి బ్రదర్స్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్.జగన్, ఇతర ముఖ్య నేతలు పెళ్లికి హాజరు అవుతుం డటంతో పోలీసు అధికారులు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.



భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసిన వివాహ వేదిక దృశ్యాలు

# భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా పుట్టపర్తి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌లతో పాటు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ లకు స్వాగతం పలుకుతున్న దృశ్యాలు

